R.No.M 3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT
A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపుటం 16 సంచిక 52 | శుక్రవారం - 21—12—45 - నెల్లూరు. | వెల 0—1—6.

జగత్ప్రథః

దొంగలుపడ్డ ఆరుమాసాలకు.......

జావా జాతీయ ప్రభుత్వ అధ్యక్షుడు డాక్టర్ సోకార్నో "వల్లెంకు మర్లండి" అను మహాత్మాగాంధి నినాదమును యెత్తిపట్టాడు. బటేవియా రేడియో నుంచి. డచ్‌వారు పెత్తందారులుగా గాక, సోదరులుగా జావాలో వుండటానికి ఆక్షేపణలేదని జాతీయ ప్రభుత్వం ప్రకటించింది, జావా జాతీయ విప్లవము నణచుటకు పూనుకొన్న బ్రిటిష్ సామ్రాజ్య సేనలు గ్రామాలను స్మశానవాటికలు చేసేస్తున్నాయి. రెండు గ్రామాలు దగ్ధంచేయబడ్డాయి. దీన్ని నాజీ ప్రతీకార ఘాతకచర్యతో బ్రిటిష్‌పత్రిక డైలీవర్కర్ పోల్చింది.

పర్షియా(ఇరాన్)ఉత్తరరాష్ట్రం అజర్ బైజాన్‌లో బయలుదేరిన విప్లవం విజయమందింది. ప్రజాస్వామికపార్టీ విజయపతాక నెగురవేసి, "స్వపరిపాలనము"ను నెలకొల్పుతుంది. పన్నెండు పాయింట్ల ప్రణాళికనుగూడ ప్రకటించిందాపార్టీ. ఈవిప్లవాగ్నియే, కాస్పియన్ సముద్రమునంచున అజర్‌బైజాను ఆనుకొనియున్న గిలాన్‌రాష్ట్రంలో గూడ రగుల్కొందిట!

దొంగలుపడ్డ ఆరునెల్లకు కుక్కలు మొరిగినట్లు అమెరికా యిప్పుడు కళ్లుతెరుస్తున్నది. ఇరాన్‌లో బయలుదేరిన యీ విప్లవం స్థానికమైన, తాత్కాలికమైన ఉద్రేకముతో కూడుకున్నది కాదనీ, బయటివారి (రష్యా) ప్రేరణవల్లనే బయలుదేరిందనీ అమెరికా అధికారులిప్పుడు తెలుసుకున్నట్లుంది! ఐతే యిది తెలుసుకోటానికి యింతకాలం పట్టవలెనా! తన దేశంలో, తన ప్రజలుసాగిస్తున్న తిరుగుబాటును అణచుటకై బయలుదేరిన పర్షియా సైన్యాల నేనాదైతే రష్యా 'ఖడా రహో' అన్నదో అనాదే అర్థంచేసుకోవచ్చు తెలివుంటే!

అజర్‌బైజాన్ రాజధాని టేబ్రిజ్‌కోటలోని ఇరాన్ సైనికులు 900 మందిని రష్యా సైనికులు, తిరుగుబాటుదారులు కలిసి, ముట్టడించి లొంగదీశారని లొంగుబాటు సేనానాయకుడు అంటున్నాడు. కత్తిలో విదేశాలలో పోషరిటం స్థాపించటమా. లేక ఇరాన్ నూనెగనులపైగల ఆశాప్రేరణ ఫలితమా!

త్రిమూర్తులు (అగ్రగాములు మాలటోవ్, బెవిన్, బిర్నెస్. రష్యా-ఇంగ్లండ్-అమెరికా విదేశాంగ మంత్రులు) మాస్కోలో మంతనాలు జరుపుతున్నారు, 16 తేది ప్రారంభమైనదీ త్రిమూర్తుల సమావేశం. ఇరాన్ వ్యవహారంమీద 'కుస్తీపట్టు' ఒక్కటేనా చర్చనీయం! లోనెదన్నీ....బెర్లిన్‌సమావేశంలో పేరీ వద్ద ముక్కు విరచుకోవాలంగా ముందు.

చైనా జాతీయ- కమ్యూనిస్టు రాయబారాలు జరుగనున్నాయి. కమ్యూనిస్టు ప్రతినిధి చుంకింగ్ వచ్చాడు. "కమ్యూనిస్టు సంయుక్తకేంద్రప్రభుత్వసిర్మాణముకు ఆక్షేపణ లేదుగాని. ఏక నాయకత్వమునసే దేశంలోని సైన్యాలన్నీ వుండాలని" జాతీయ ప్రభుత్వ సమాచారమంత్రి కె. సి. వు మాట! నిజమే మరి. పలు స్వతంత్ర సైన్యాలు ప్రమాదకరమేగదా! రష్యాను చూచియైనా యిద్దరూ గుణపాఠం నేర్చుకోరేం?

ఫ్రాంకో(స్పెయిన్ నియంత)వండా పడదాం రండర్రా అని కేకలేసినకేక పెర్రికేక అయి పోయింది. బ్రిటన్, అమెరికాలు ఇంకా 'బుజ్జగింపు' పద్ధతినే అనుసరించాలను కుంటున్నాయట! ప్రత్యక్షవైరము ఫలరహితమని వారి అభిప్రాయమట!

ఈజిప్టులో డయట్ (శాసనసభ) ఎన్నికలు జనవరి 24 ఆ ప్రాంతములో జరుగనున్నాయి.

ఆజాద్ హింద్‌ఫౌజ్ సబ్ ఆఫీసర్ షేక్ బాదుషా

దర్శి తాలూకా రామభద్రాపురం యువకుడు షేక్ బాదుషా 18 యేటనే మిలిటరీలోచేరి. సింగపూరులో జపానుఖైదీయై, పిమ్మట నేతాజీ నాయకత్వమున నడచిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లోచేరి, సబ్ ఆఫీసరై ఇటీవలనే జైలునుండి విడుదలై స్వగ్రామం వచ్చేశాడు. తాలూకా కాంగ్రెస్ నాయకులు వీరిని పరామర్శించారట.

ఎలెక్షన్ కబుర్లు

కేంద్ర శాసనసభ ఎన్నికలు అన్నిరాష్ట్రములందు పూర్తయినాయి. కాని ఎన్నికఫలితములు మాత్రం అన్నీ పూర్తిగా యింకా ప్రకటితంగాలేదు. వచ్చేవారాన అన్నిపార్టీల బలాబలాలను వివరంగా ప్రకటించగలం.

మహమ్మదీయులకు ప్రత్యేక నియోజకవర్గాలున్న అన్నిచోట్లను ముస్లింలీగే గెలిచింది. కాని అనేకచోట్ల పోటీన్యాయబద్ధంకాలేదని, జాతీయ ముస్లిం ప్రజాపార్టీ, వారి అభ్యర్థులను బెదిరించి, దాదిమాత్రమే గెలువగల్గింది లీగ్!

యు. పి. లో ప్రభుత్వ అధికారవర్గాల బలము, సహాయముగూడ లీగ్ అభ్యర్థులకు లభించిందనీ, అందువల్లనే వారు గెల్వగల్గారనీ అనేక ఆరోపణలు చేయబడ్డాయి. ఈ 'అధికార అత్యాచారాలు' గురించి విచారణ జరుగనున్నది.

బెంగాల్‌లోగూడ యిట్టి అత్యాచారాలే జాతీయ ముస్లిం అభ్యర్థుల పరాజయముకు హేతువని బెంగాల్ పులి ఫజలల్‌హక్ ఆరోపణచేశారు. గాంధిజీకిగూడ అధికార అత్యాచారకాండ వివరములు, లీగ్ దౌర్జన్యకాండ విశేషాలను పవిస్తరముగ హక్‌గారు వివేదించారు.

బెంగాల్ జనరల్ నియోజకవర్గమునుండి శ్రీ శరత్చంద్రబోస్, నాగేంద్రనాథ ముఖోపాధ్యాయ, శశాంకశేఖర సన్యాల్, లాహిరీ చౌదరి గారలు కేంద్ర శాసనసభకు ఎన్నుకోబడ్డారు.

కేంద్ర శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకులుగ బహుశః శ్రీ శరత్‌చంద్రబోస్‌గారుగాని, అసఫాలీ గారుగాని వుందురు.

పార్టీసభ్యుల సమావేశం ఢిల్లీలో జనవరి 18 తేది జరుగుతుందిట.శాసనసభ ప్రథమసమావేశం 21తేది జరుగును. బడ్జెట్‌సమావేశం ఫిబ్రవరిలో జరుగును.

రాష్ట్ర శాసనసభ ఎన్నికలుగూడ ప్రారంభమైనాయి. పరిహద్దులో ఏడుస్థానాలు కాంగ్రెసుకు పోటీలేకుండా లభించాయి.

వెంకటనారాయణ రెడ్డిగారు నిలుస్తున్నారు.

గూడూరుదివిజన్ కాంగ్రెసుఅభ్యర్థిగా బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు ఈదఫా శాసనసభకునిల్చుటానికి నిన్న దినంకు దక్కిలాభిప్రాయంతెలుపలేదు.

రైతుల బలవంతంతో ఇప్పుడు తాను విల్చుటానికి నిశ్చయించుకొని, కాంగ్రెసుపార్లమెంటరీబోర్డుకు దరఖాస్తుగూడా పంపినారు.

జమీందారీప్రాక్ష ముఖ్యంగా వున్నదిగనుక అదివిజనులో తక్కినవారు సడుకుకొని రెడ్డిగారికి అవకాశమివ్వగలరని ఆశిస్తున్నాము.

పంజాబ్‌లో మూడుస్థానాలలో కాంగ్రెసుకు పోటీలేదు.

కేంద్రశాసనసభ ఎన్నికలందు హిందూమహాసభకు ఘోరపరాజయం సంభవించింది. ఐనా రాష్ట్ర శాసనసభ ఎన్నికలలోగూడ తలమార్చాలనిందే అని తీర్మానించారు. పార్లమెంటరీబోర్డుల పునర్నిర్మాణం జరుగుతోన్నదిగూడ.

కాని పేరొందిన సర్దార్ నగేలు సింగువైతే కమంది హిందూమహాసభనేతలు కాంగ్రెసులో చేరుతున్నారు. డాక్టరు. వరదరాజులునాయుడుగారున్నూ, అస్సాం మాజీ హిందూసభ అధ్యక్షులు కాళీరాం బర్మన్‌గారున్నూ హిందూసభనుండి రాజీనామాయిచ్చి కాంగ్రెస్‌లో చేరారు.

మనరాష్ట్రంలో. జస్టిస్ పార్టీగూడా రాష్ట్ర శాసనసభ ఎన్నికలందు పాల్గొంటుందట! కానీ వివిధ జిల్లాలలో పార్టీ కురిదులములు (కడపలో సి. ఎల్. నారాయణరెడ్డి, బొబ్బిలిలో మాజీ జిల్లాబోర్డు అధ్యక్షులు) పార్టీకి రాజీనామాయిచ్చి కాంగ్రెసులో చేరారు.

నెల్లూరుతాలూకా రైతులకు హెచ్చరిక

ఇందుమూలముగ నెల్లూరుతాలూకా యావన్మంది రైతులకు తెలియజేయడమేమనగా:—

నెల్లూరుక్రింద నీరుపారుదల చాలాఇబ్బందిగ వుండి, చాలాభూములు నుక్తికోయేస్థితి ఏర్పడి యున్నది. యీ విషయమై యోచించుటకు 27—12—45 వ తే సా॥ 3 గం.లకు నెల్లూరు డెప్యుటీకలెక్టర్ యింజినీరుగారి ఆఫీసులో ఇరిగేషన్ అడ్వయిజరీబోర్డు అత్యవసర సమావేశము జరుగును. యావన్మంది రైతులువచ్చి వారి యిబ్బందులు తెలుపుతూ, తగుసలహాలివ్వవలసిందిగా ప్రార్థించడమైనది.

(సం) కాకుటూరు లింగారెడ్డి.
ప్రెసిడెంటు, పెన్నారులనకట్ట అడ్వయిజరీబోర్డు.

లోకాభిరామాయణం

చండి జగన్నాథం

75000 మంది తమవారు నాజీల నెదుర్కొని ఫ్రాన్సులో బలిపీఠమెక్కి ఫ్రెంచిప్రజల విశ్వాసాన్ని అక్కడి కమ్యూనిస్టు పార్టీవారు సంపాదించారని 'ఏసిల్స్ ఏజ్' వార్త.

ఇండియాలో 1942లో సామ్రాజ్యంతో చెలిమి చేసి, ఎన్నివేలమంది దేశభక్తులను, విధ్వంసకులుగా పంచమాంగదళంగా పేర్కొని, పత్రికలలో వారి పేర్లను ప్రకటించి ఇక్కడి మాస్కో మానసపుత్రులు, జూనియర్ దేశభక్తులు, విపరీతబుద్ధుల ప్రజాహృదయాన్ని ఎంతగా చూరగొని, కడకు కాంగ్రెస్ నుంచి అర్థచంద్రాకార మైనంతవరకు పోరాడినారో గమనించండి.

అదెక్కడ, ఇదెక్కడ!

జైకోస్లొవేకియాలో పరిశ్రమలను ప్రజాయత్తం చేసే బెనిష్‌ప్రభుత్వాన్ని అభినందించే 'ప్రజాశక్తి' పార్టీ, అదేపనికై కంకణబద్ధమైన జాతీయకాంగ్రెసును దూషిస్తూ, నవాబ్ శాహిల్ అనగా ముస్లిం జమీందారీకి ప్రాత్యామ్నాయమైన. కాంగ్రెసును తూర్పార బట్టే సంస్థలకు దోహదంచేయుటం, కడకు జాతీయ సంస్థకే పోటీకావటం ఏమి విచిత్రమైనది?

వీరేనా జమీందారీ విధానాలను కూలద్రోసేది? యూరప్‌లో ఏమంచిని వీరుసాగడుతారో, అది ఇండియాలో వీరికండ్లకు చెడుగా కనపిస్తున్నదే. ఈ కామెర్లకు చికిత్సచేసేవిధానం లేదా?

చైనాలో అంతర్యుద్ధం ఆపమని ట్రూమన్ సలహా. చేస్! ఆపితే ఏపనువద్దన్నారయ్యా. కీలకం సిరేతుల్లో స్టాలిన్‌సాహెబ్ చేతుల్లోనేవుందే! మీ ఇద్దరు పెద్దమనుషులైతే, మనలోమాట చైనాలో ఇక తగాదాకు ఆస్కారమేదీ?

అంతఃకరణశుద్ధి లేనిది అజ్ఞానం నశించదని మహాత్మాగాంధి ఉపదేశం.

అజ్ఞానం, మౌఢ్యం లోకంలో నశిస్తే బ్రిటిష్ సామ్రాజ్యమువంటి కళంకం,యుద్ధానికి ఇవన్నీ జరిగే మార్గం?

ఈ గాంధీ పిచ్చివాడు. అందర్నీ జ్ఞానమయులను చేసి విడిచిపెడ్తే, ప్రాపంచిక పెత్తందార్ల ప్రాబల్యం ఇక క్షణమైనా వుంటుందా? ఇక లోకసంరక్షణ జరగగలదా?

చర్చిల్, అట్లీ అన్నయ్యలూ, ట్రూమన్, స్టాలిన్ భాయీలూ. మీరు అగ్రహించకండేం. తెలివి, తెలియని మాగాంధిమాటల కేమిలెండి! మీపనేదో మీరు చేసుకోండి. తెలిసివచ్చేరోజున సంగతి సందర్భాలు తెలిసిపోతవి. అదీ ఎంతోకాలం పట్టదులెండి.

స్టర్లింగ్‌నిల్వలందాకి కొంతతగ్గితే, వ్యాపారద్రవ్యం. నేను విచారించను —చునిలాల్‌భాయీ.

అంటే మనదాకీని ఏగనామం పెట్టడానికి బ్రిటిష్ నిశ్చయించుకున్నట్లేగా! ఎంత ఏగనామం పెట్టించుకోవడం అనేదే మనకు మిగిలినసమస్య. ఇటువంటి ధర్మమూర్తులు ప్రపంచాన్ని పాలించబోతున్నారంటే జనానికి మూర్ఛరాక ఏమవుతుంది?

మూలవ్యాధి

మూలవ్యాధి, భగందరాలు, బూటీలు, అనిరేషన్ లేకనే కుదుర్చబడును. కొద్దిరోజులు మాత్రమే యిక్కడుందును.

—ధనంజయనాయుడు,
శివరంవారివీధి - నెల్లూరు.

మీ కట్టడములు శాశ్వతముగానుండుటకుగాను

"ఏ. సి. సి." బ్రాండు పోర్టులాండు సిమెంటునే ఎల్లప్పుడు వాడుడు

యుద్ధకారణముగా గత మూడుసంవత్సరములనుంచి మా ఖాతాదారులకు, వారి అవసరసమయాలందు సిమెంటుసప్లయి చేయలేనందుకు చాలా చింతిల్లుచున్నాము, కాని యిప్పుడు ఎవరికి ఎంత సిమెంటుకావలసినను అవసరపు సిమెంటు అడ్డోయి జరుగారిపర్మిటులేకుండా సప్లయిచేయగలమనితెల్పుటకు సంతసించుచున్నాము.

యిట్లు,
ఆలపాటి రాఘవమూర్తి,
ఏ. సి. సి. సిమెంటు స్టాకిస్టు,
సంతపేట - నెల్లూరు.

హెడ్డాఫీసు - బెజవాడ

CALCUTTA
N. N. SEN & Co's
KESHRANJAN HAIR OIL
A Toilet Luxury.
Maharajah Sir
Jatindra Mohan Tagore
K. C. S. I.
Stockists:- C. R. GOPAL BROS, Nellore.

ది
పృథ్వీ ఇన్‌ష్యూరెన్సు కంపెనీ
10, ఆర్‌మీనియన్‌వీధి - మదరాసు
ప్రకటించిన - గైకొనబడిన - చెల్లించిన మూలధనము
రు 15,00,000/-
సర్. ఎన్. గోపాలస్వామిఅయ్యంగార్,
ని. ఎస్. ఏ., ని. ఐ. ఇ., పూర్వ కాశ్మీరప్రధాని - అధ్యక్షుడు.
ఎస్. పార్థసారథి, బి. ఎ.; బి. ఎల్. - మేనేజింగ్ డైరెక్టరు.
అన్నివిధములైన బీమావ్యాపారములు చేయుచున్నది
నెల్లూరుజిల్లాలో పలుకుబడిగల పెద్దమనుష్యులు ఏజంట్లుగాకావలసియున్నది.
వివరములకు: మరుపూరు కోదండరామరెడ్డి,
ఆర్గనైజరు, ప్రభాతప్రెస్ - నెల్లూరు.

కామినియా నూనె (రిజిస్టర్డు)
శిరోజములకు, మెదడుకు అద్భుత మైన శాస్త్రోక్తమగు తలనూనె.

పెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అంద మును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొనంగి తృప్తిపర చును.

ఓహో దిల్ బహార్ (రిజిస్టర్డు)

ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.
సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాడుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.
శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
దివాకర బ్రదర్స్
బ్రాడీపేట్ రోడ్డు. 1 : నెల్లూరు.

సుధాచంద్రిక.
"అన్ని రోగములను అద్భుతముగ తగ్గించును"
అన్ని చోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

కండపుష్టికరము
ఆనందసుధ
సమస్త వ్యాధిహరము
డాక్టర్
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. .... (M.S.M.Ry.)

మనము - మనకళ: (5)

దర్శకుడు : అతనిబాధ్యత

సటుడైనమాత్రాన దర్శకుడు కాగలడా?

—ఆచార్య ఆత్రేయ.

ప్రతి నాటకసమాజానికి ఒక దర్శకుడుండాలి. వుంటాడు. నేను ఎన్నోరకాల దర్శకులను చూచాను. వది నాటకాంతు హార్మోనియం వాయించి వచ్చాడొచ్చిన పల్లెటూరి నాటకాందర్శకుడు. ఒక సమాజంలో ఏవోవేషాలు వేస్తూంది హీరోపాత్ర యిలా లేదని ఆలిగి వైటపడి క్రొత్తనమాజం ఒకటి లేవదీసి ఆయ్యేదర్శకుడు. హీరోపాత్రవేసే హక్కుగల దర్శకుడు. కవిత్వం వ్రాసినందువల్ల దర్శకుడు. సమాజంలో గొప్పహోదా వుండిబట్టో. డబ్బుంద బట్టో ఎన్నుకోబడేదర్శకుడు. ఇంకా ఇంకా ఎన్నో రకాలు; పల్లెటూళ్లకు పట్టణాలనుంచి ఎగుమతికాబడే దర్శకుడు మరీ మోరం. 'పిదాదాయి' అని పరిశే దర్శక పిశాచాలెందరో!

ప్రదర్శనవిజయం ముస్యాతికభాగం దర్శకుని మీద ఆధారపడివుంటుంది. నాటకరచనలో మహా గొప్పలేకున్నా ప్రదర్శన ప్రతిభవల్ల జయప్రదంగా రక్తికట్టిన నాటకాలున్నవి. రచన ఒకయెత్తు, ప్రదర్శన మరోయెత్తు. రచనకు ప్రదర్శనవల్ల మెరుగు వస్తుందికానీ ప్రదర్శనచెడితే రచన ఎంతరాగున్నా తుస్సుమంటుంది. కనుక ఈ ప్రదర్శనను వడిసించే భారమంతా వహించిన దర్శకుని దార్యత మనం గుర్తించాలి. ఇక్కడ ఒక్కవిషయం చెప్తాను. ఒక నాటకంలో ఒకపాత్ర సరిగా నిర్వహించలేదను కోండి. ఏమయ్యా అని ప్రశ్నిస్తే, "ఏముందా పాత్రలో; అంతకన్నా ఏంచేయమన్నావు. వట్టి తుక్కు కారెక్టరు అంటారు. ఇది దర్శకునిలోపం అంటాను నేను. ఎంత చెడపపాత్రయినా సరే కవిచ్వాసిన ముక్కలతోనే అమోఘంగా చేయించే Inventive శక్తి దర్శకుడికవసరం. దర్శకునికి సర్వతో ముఖ విజ్ఞానంకావాలి. ఏకవికానీ అనుకున్నదంతా వ్రాయలేదు. కొంతవ్రాసి కొంత పూహకు వదిలేస్తారు. అవదలినదాన్ని పూహించాలి దర్శకుడు. ఆ పూహించటంలో కవి అనుకోనివి, మెరుగైనవి వస్తే దర్శకుని గొప్పతనం అదే; కవి పూహను అందుకోలేక, అందుకోవాలనే యత్నములేక కేవలం అతనువ్రాసిన అక్షరాలను కొన్నిసార్లు గట్టిగా, కొన్నిచోట్ల తిన్నగా పరికించేదే దర్శకుని పనికాదు. కానీ యిలాంటి దర్శకులనే మనం సామాన్యంగా చూస్తూంటాము. కొంచెం న్యాయానికి ఆద్దవచ్చేవారైతే ఏం చేయమంటారండీ; మనుష్యులు, పరికరాలంటే ఎంతైనాచేయవచ్చు అంటాడు. ఆమాట కూడా దర్శకుడనాల్సిందికాదు. తన దండదాటులో వుండే పరికరాలతో తన సమాజంలోని నటులతో పీలయ్యేనాటకానే ఏరుకొని వున్నదానితోనే ఉత్తమము, నవ్యమైనదాన్ని సృష్టించాలి దర్శకుడు. అన్నివుండే ఆశేవాళ్లు చాలామంది. అందులో విశిష్టత ఏమీలేదంటాను. కనుక నాటకాన్ని, నటులను ఎన్నుకోవడంలో దర్శకునికి స్వాతంత్ర్యం ఆవసరం. దర్శకుని తెలివితేటలు తెలిసేదందులోనే.

ఇంతస్వాతంత్ర్యం దర్శకునికిస్తే తక్కినవారివనే మిటి? వాళ్లేంచేయాలని ప్రశ్నిస్తారు. సమాజాన్నంతా దర్శకుని నెత్తికినెట్టమని నేననను. దర్శకునికి కొన్ని హద్దుపద్దులుకూడా అవసరమే. అది సమాజ పరిస్థితులనుబట్టి. దర్శకునిమీదవున్న నమ్మకాన్నిబట్టి సమాజవర్యులు నిర్ణయించుకోవాల్సిందే. కానీ సామాన్యంగా కొన్నిచెప్తాను.

డబ్బుకర్చు విషయంలో మాత్రం దర్శకుని స్వేచ్ఛగా విడవకూడదు. అలాయిస్తే వట్టి పూహలమనిషి కాబట్టి రెండుదినాలలో నాటకసమాజాన్ని దివాలా తీయిస్తారు. సమాజ కార్యవర్గంవారు డబ్బువిషయం చూడటంమంచిది. అలాగని దర్శకుని ఏకొర్కక్క అతనితో పీకైనంతవరకు సహకరిస్తూ పోవటం ధ్యం. ప్రతి నాటకసమాజానికి కార్యవర్గంకాక Dramatic sub-Committe ఒకటి వుండటం మంచిదంటాను. ఈకమిటీవారు నాటకవిషయంలో, నటులవిషయంలో భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు నటులు దర్శకుడు చెప్పేలాచుకోకుండా మంచి చెప్పేరీతి నిర్ణయించాలి. ప్రదర్శనను సక్రమంగా చేపేదార్యతఅంతా దర్శకుని నెత్తిమీదవున్నా నాటకానికి అంగాలైన సంగీతం, మేకప్, తదితరాలకు వేరుగా ఒక్కొక్కరుండాలి. వీరు, దర్శకుడుకలిసి నడుస్తూంటారు. వీరంతా దర్శకునిక్రింది మనుష్యులన్న భావంమాత్రం రాదు. ప్రత్యేకంగా తమతమ కాలంలో వారు కృషిచేస్తూ నవ్యతను తీసుకరావాలి. దర్శకుడు వాటిని వుపయోగించుకుంటాడు. వీరంతా డ్రమెటిక్ సబ్ కమిటీలో సభ్యులుగా వుండవచ్చు. కానీ కార్యవర్గంలోంచి కార్యదర్శి, సామాన్యసభ్యులలోనుంచి ఒకరిద్దరు యిందులో వుండాలి. కార్యవర్గంలో దర్శకుడుండరాదంటాడు కొందరు. వై వువవర్గ ప్రతినిధిగా దర్శకుడు వుండితీరాలంటాను నేను. మళ్ళా యిక్కడ హెచ్చరిస్తున్నాను—కళాభివృద్ధి, తద్వారా ప్రజాసేవ ఆదర్శంగా అందరికీ వున్నపుడే యీసేర్పాటు. అదిలేనిస్థలు యీపన్నీ మరింత కీడులాటలకు యుద్ధరంగమవుతవని జాగ్రత్త.

అంతా సక్రమంగాజరిగితే ఇంకొక్కటేర్పాటు చేసుకోవచ్చు. అన్నినాటకాలూ ఒకరే దర్శకుడుగా వుండటంకూడా అంతమంచిపనికాదు. నాటకాలలో ప్రదర్శనల్లో ఎన్నో తిరుగుబాట్లు యి. అన్నితిరుగు నాటకాలను ఒకడు అవగాహన చేసుకోలేకపోవచ్చు. దర్శకునికన్న మిన్నగా ఒకడొకతిరుగు నాటకాన్ని పూహించవచ్చు. 'ఆనాటకానికి దర్శకత్వం అతనికివ్వడం మంచిది. అంతేగాదు దర్శకుడు తనతో నడుగుగిని తర్ఫీదుచేసుకొన్ని వాకి అవకాశం యివ్వడం బాగుంటుంది.

ప్రతినటుడు దర్శకుడు కాగలడా; ప్రయత్నిస్తే కావచ్చుకానీ నటకుడైనంతమాత్రాన దర్శకత్వానికి అతనికి అర్హత హక్కురాదు. ప్రతిదర్శకుడుమాత్రం నటుడుగా వుండాలి. అంతే!! ప్రతి నాటకంలో వేషం వేయటం అంత మంచిదికాదు. అపుడుగా ఎప్పుడైనా పాత్ర తీసుకోవచ్చు.

సూత్రధారుడు

ఎవరున్నాలేకున్నా దర్శకునితోడాటు సూత్రధారుడు తప్పక వుండితీరాలి. విష్కామీవులంలో ఇతడొకడు. తెరవెనుక మనిషి. ఇన్నాళ్లు ఇతన్ని అసలు కునేవాడేలేదు. ఇప్పుడిప్పుడు ఇతనికి ప్రాధాన్యత వస్తూంది. రంగస్థలంలో పరికరాల్ని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత, తెరం ప్రయోగాన్ని చూడుకోవాల్సిన భారం ఇతనిది. దర్శకుడనుకున్న భావాల్నంతా ప్రత్యక్షంగా కార్యరూపేణ పలవంతంచేసేవాడితడు. ఇతన్నే స్టేజి మానేజర్ అంటారు. తెరవెనుక ఇతడు కీరీటంలేనిరాజు. ఒక్కొక్కపాత్ర తెచ్చిన పరికరాలు తనక్కరింపబడి, తేవికి తెచ్చినగిలేదీ ఇతనికే అందుకే ఇతడు గమనించవలసిన ముఖ్య విషయం స్టేజిరోడకి ఎవ్వరిని రానీకుండటం ఇది తనకూ, నాటకానికి, నటులకు, కొన్నిచోట్ల ప్రేక్షకులకు కూడా చాలా మేలుచేస్తుంది. తొంగిచూచే ముఖాలు, తెరవరి వుండనుకొని ఇటునుంచీ అటు పరుగెత్తటోయి తెరలేచి వుండటంమాని విత్తరటోయి విక్కుములతో పరిచిపోయి రక్తినపట్టించేవాడు తప్పి పోతారు. (వచ్చేవారం)

ఇల్లు అమ్మబడును

★

113 పణతులవారివీధి.

వివరాలకు:—

అమీరు అరుణాచలం శెట్టి (సంగం)

C/o పేరూరు రంగనాథం.

పంట్ల అంగడి, బజారు.

కావలి డి. ము. కోర్టులో

అసలు నె 236/1945.

వాది: నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటువారు

ప్రతివాదులు: వి. వి. సుబ్బరావు వగైరాలు

యీనెంబరు దావాలో 1 వ ప్రతివాదికి దావానోటీసు జారీకానందున తిరిగి 1 వ ప్రతివాది వి వి. సుబ్బరావు ఆక్షేపణకుగాను 24—1—46 టికి వాయిదా వేసియున్నది. గాన 1 వ ప్రతివాదికిగల ఆక్షేపణలను పై తారీఖున తెలుపుకోవలెను. లేనియెడల సదరుదావా విషయం 1 వ ప్రతివాది పరోక్షమున తీర్మానింపబడునని తెలుపడమైనది.

వి. కె. సుబ్బయ్య. వాది-ప్లీడరు.

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. 120/45.

పిటీషనరు: గిరిరాజు సత్యవర్ధనమ్మ

ఆంధ్ర యిన్షూరెన్సు కంపెనీలో లేటు శ్రీ గిరిరాజు నారాయణరావుగారికి రావలసిన మొత్తము రు 1250/—లను ఆయన చనిపోయినందున ఆయన వ్రాసిన వీలు ప్రకారం ఆయన భార్యలగు పిటీషనరు సదరు మొత్తమును రాబట్టుకొనుటకు సక్సెషను సర్టిఫికేటు యిప్పించమని యీ నెంబరున పిటీషను పెట్టుకొనియున్నది. కాబట్టి సదరు పిటీషను 29—12—45 తేదికి వాయిదా వేసియున్నది. ఆక్షేపణ చెప్పుకొనువారు సదరు వాయిదాలోజు వుదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణ చెప్పుకొనవలసినది.

జి. లక్ష్మీనరశింహం, పిటీషనరు ప్లీడరు.

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

అసలు నె. 132/1943 రు.

వాది: ముప్పానేని క్రిష్ణమ్మ.

ప్రతివాదులు: కొల్లూరు రమణప్ప వగయిరాలు.

(2) కొల్లూరు లక్ష్మయ్య. (3) కొల్లూరు కోటయ్య. (4) కొల్లూరు శివయ్య. (5) కొల్లూరు నారాయణ. 3 నుంచి 5 కు మయినర్లు అయినందున్న గార్డియను మేనమామ మద్దినేని కోటయ్య అనేవారికి.

ఈనెంబరు వాది మీతాలూకు స్థిరాస్తిని యాలం వేయించమనికోరి పిటీషను దాఖలుచేసినందుకు సేల్ నోటీసు, పాటలనోటీసు నిమిత్తం తే 5-1-1946 టికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు 10 గంటలకు కోర్టుకుహాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీపరోక్షమందు అమలు జరుపబడును. పవని రామకృష్ణయ్య. వాదిప్లీడరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 125/1945

పిటీషనరు: గోపిరెడ్డి నాగమ్మ

రెస్పాండెంటు: సద్దా పోలిరెడ్డి

లేటు సద్దా పిచ్చమ్మకు N. D. M. Court file O. S. No. 798/1939 రు డిక్రీదారులకు చేరవలసిన బాకీవసూలుచేసుకొనుటకుగాను ఆమెకుమార్తెయున్న ముఖ్యవారసున్ను అయిన పిటీషనరు తనపేరటికి వార్సుసర్టిఫికేటు యిప్పించగోరి దాఖలుచేసిన పై నమూదుపిటీషను నోటీసునిమిత్తం తే 29-12-1945 టికి వాయిదా వేయబడియున్నది గనుక సదరుతేది పగలు 10 గంటలకు కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేనియెడల సదరువిషయమై పరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.

జి. సంజీవరావు - పిటీషనరు వకీలు.

చందాలు ఎగబెట్టిన పెద్దలు

కొడుమంచి సీతారామయ్య- గంపలగూడెం.

వీరు 2 సం॥ చందా యివ్వాలె. 9 పర్యాయాలు బిల్లులు, 5 పర్యాయాలు వి. పి. లు. 3 పర్యాయాలు కార్డులు వ్రాశాము. పోనీ నే నివ్వలేనని ఒకకార్డు ముక్కన్నా వ్రాయకూడదా? జవాబులేదు. అల్లీ జీవంలేని పదార్థంతో ఎల్లెటూర్లు మ్రగ్గిపోతున్నాయి.

చందాదార్లను మేము ప్రార్థించేదేమంటే. పత్రిక తమకు అక్కరలేకపోతే అమాటచెప్పండి. అంతేగాని వి. పి. లు త్రిప్పగొట్టడంమాత్రం పెద్దమనిషితనంగాదు.

ఈ దురలవాట్లను పోగొట్టడానికే మేమీప్రచారంచేస్తున్నాం. ఇంతటనైనా మా చందాదారులు గమనిస్తారనే మా ఆశయం. —పత్రికాధికారి.

జమీన్ రైతు

21—12—45 :: శుక్రవారం

కాంగ్రెస్ శాసనసభ్యత్వం

"తమ శక్తిసామర్థ్యాలను, వ్యవధిని పూర్తిగా రాష్ట్రప్రజాసేవనిమిత్తం వినియోగించేవారినే శాసనసభకు అభ్యర్థులుగా నిర్ణయించడం అవసరం" అని మొన్న 19 తేదీ రాజమండ్రిలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘసభ అధ్యక్ష పీఠంనుండి ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశంపంతులుగారు ఉదాత్తమైన సూచన చేశారు.

శ్రీ ప్రకాశంపంతులుగారి నాయకత్వమందు సంపూర్ణ విశ్వాసమును ప్రకటించిన రాష్ట్ర కాంగ్రెసు సంఘము, పంతులుగారిసూచనపై పార్లమెంటరీబోర్డును, జిల్లా కొకరుచొప్పున, కో ఆప్టు చేసుకొనుటద్వారా, విస్తరింపచేసిన రాష్ట్ర కాంగ్రెసు సంఘం శాసనసభ అభ్యర్థుల నిర్ణయం విషయమైకూడ శ్రీ పంతులుగారిసూచనను, అక్షరాల అమలుజరిపి, రాష్ట్ర కాంగ్రెస్ సేవకుల, ప్రజలందరి మన్ననలకు పాత్రమౌగాకయని ఆశిస్తున్నాం.

కాంగ్రెస్‌లో గట్టి క్రమశిక్షణ, కట్టుదిట్టులేనందున, బహుళ ప్రజావుద్యమ సంస్థగామాత్రమే కాంగ్రెస్ యిన్నినాళ్లుగా వుంటూవచ్చినందున, అనేక యితరకారణములవల్ల, అంతర్భృందములనేకం కాంగ్రెస్‌లో వున్నాయనేమాటను కాదనలేము.

కాని రానున్నయెన్నికలు అత్యంత ప్రధానమైనవి. భారతదేశ భవితవ్యమును యీ ఎన్నికలు తేల్చాలి. కాకుంటే యింక యెంతకాలం బానిసత్వము ననుభవించాలి? జవహర పండితులన్నట్లు ఎన్నికల అనంతరం "బ్రిటిష్ ప్రభుత్వం ప్రజాపరిషత్తును విర్మించనిచో 'అన్యులు' అందుకు పూనుకోవాలసియుండును." ఇక ఆ 'అన్యులు' ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులుగాక యింకెవరుకాగలరు? ఈ విధంగా రానున్న ఎన్నికల ప్రాధాన్యత విదితమౌతున్నది.

ఇట్టితరుణంలో, ప్రకాశంగారు సమయోచితమైన సూచనచేసినందులకు వారిని అభినందిస్తున్నాం.

ప్రకాశంగారి సూచనను సుహృద్భావంతో స్వీకరించి "అధికారపక్షంలోవున్న ముఠాలవారు, ఇతర ముఠాల సుహృద్భావమునుపొందే దాక్షిణ్యమును ప్రదర్శించాలె. రానున్న పోరాటమునైన దృష్టియందుకొని, అన్నిముఠాలవారిని కూడగట్టుకొని, దిట్టలైనవారినే శాసనసభ ప్రతినిధులుగ పంపవలెను." అట్లుజరిగిననాడు ఆంధ్రావని అత్యంత ముదమంది, జైహింద్ అని ముక్తకంఠంతో దిక్కులు పిక్కటిల్లునట్లు నినాదము చేయగలదు.

"తిరిగి స్వతంత్ర భారతంలో అచిరకాలములో కలుసుకుందాం" అని 18 తేదీ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుపోతూ నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట ప్రజలకు ఆసఫాలీగారు సందేశమిచ్చారు.

నెల్లూరు ముచ్చట్లు

కావ్యపఠనం

గడ్డె సత్యనారాయణస్వామిగారి "పావవికస్య" పఠనం:—

నల్లేరుపై బండి నడచిన విధముగా
సరళమైనభాష దొరలిపారె
చెత్తలేదు, కొత్త వెలుగులునూ లేవు
విశ్వదాభిరామ వినరవేమ॥

• • •

దుప్పూరు బల్లయ్యకు

"వదవిగోరి దివ్యపదమైన కాంగ్రేసు
రోటి, పోటిసేయ రొండుగుచెల్ల
రోశమారి పిల్లి నేతివాసనకు దా
నప్తె యేమొ దిన్నయట్లుంగుసుమ.
—శివారెడ్డి శేషురెడ్డి"

ఎలెక్షన్

గూడూరుడివిజనువిషయం తేలిపోయింది. వెంకటనారాయణరెడ్డిగారు నిలబడతావన్నారు. కాంగ్రేసోళ్లకు అన్నం బెట్టినందుకు గ్రామమునసబ్ పని, వూడబెరుకుతామని బెదిరించింది. వూడబెరికింది. (గాంధి-యిర్విన్ సంధిలో మళ్లీ యిచ్చారులేండి!) సత్యాగ్రహంలకు నిలవ నీడిచ్చాడని కేసుబెట్టింది. ఒకటికి రెండుమార్లు జైలుపాలును రుచిజూపించింది బ్రిటిష్‌సింహం—

ఇక నక్కలావగారు అదిలించారు, బెదిరించారు, గుర్రురిమారు, కేసులబెట్టారు ఆ అన్నారు, ఊ అన్నారు—

అన్నిటికీ ఢీకొని అటు ప్రభుత్వంతో, ఇటు జమీందారుతో 19-10-29 లగాయితు యీ దినం వరకు ఏకదీక్షతో నిలబడ్డ ప్రథమ రైతునాయకుడు రెడ్డి.

ఈనాడు జమీన్‌రైతుసమస్య ప్రధానంగా వుంది. గతవర్షాయం ఆంధ్రకేసరి, జమీందారీకేసరి మీసాలదిట్టిలాగి నిద్రనుండిలేపి రైతులమీదకు ఉసికొల్పినట్లయింది. ఒకమూల కాలసర్పం జమీందారీకప్పను మింగడానికి సిద్ధపడివున్నా, యింకన్నా యీ కప్ప రైతులనే పురుగులను వదలకుండా అటక్కాంటున్నది. యీకప్ప ఒకప్రక్క కాంగ్రేసుతో నేస్తమంటూనే, మరొకప్రక్క రైతులమీదకు హుంకరిస్తున్నది యీతడానికి.

ఈలాటి తరుణంలో గతసత్యాగ్రహం యీ సమస్యపట్ల తీవ్రంగా పోరిన పుట్టినాయకుడుండి యీమాటు అదో యిదో తేల్చుకోవలసినట్లున్నది. కావున గూడూరు, కందుకూరు డివిజన్లలో జమీన్‌రైతు నాయకులకు, అవకాశంయివ్వడం అత్యంత అవసరమని మనవిచేస్తున్నాం.

ఈకారణంగా వెంకటనారాయణరెడ్డిగారి అభ్యర్థిత్వాన్నిగూర్చి యింతచెప్పవలసివచ్చింది. కావున ఆ డివిజన్లలో నిలుసదలచుకొన్న అభ్యర్థులెల్లరు సాదరభావంతో విరమించుకొని వెంకటనారాయణరెడ్డిగారికి, పెరుమాళ్ళనాయుడుగారికి, అవకాశమిత్తురని కోరుచున్నాము.

• • •

రమణ జయంతి

భగవాన్ రమణమహర్షి జయంతి నెల్లూర్లో యీ 19, 20, 21, 22 తేదులలో జరుగుచున్నది. 21 తేది సా॥ 6 గం॥ వి. ఆర్. కాలేజిలో శ్రీ తులసీదాసు నాయుడుగారి అధ్యక్షాన సభ, 8 గం.కు ఉత్సవం, 22 తేది పేదలకు అన్నదానం, శ్రీ రామయోగిగారి దర్శనంగూడా లభ్యం—

మున్సిపాలిటీ

20 తేది పత్రికాప్రతినిధుల సమావేశంలో కమీషనరుగారు స్టోన్‌హౌసుపేట మిడిల్‌స్కూలును హైస్కూలుగా మారుస్తామని, కొన్ని సందులలో సిమెంటుబండలు పరుస్తామని, రు 600 లతో పన్లీకు మరుగుదొడ్లు నిర్మిస్తామనీ చెప్పారు.

ఇండ్లపన్ను హెచ్చింపు గత స.వత్సరాలకు గూడా అన్వయింపజేసినా బకాయిలకోటు యింకా తీరలేదంటారు.

సరే! లేవు ప్రజలచేత మొన్నుకోజనే కొన్నిలాకటి వస్తుందిగదా! అప్పటిదాకా పన్నులు హెచ్చించే బోక్సంపెట్టుకోవచ్చు. ప్రభుత్వపు జి. ఓ. ను పెరక్ష్యంచేయడంగాని, పందులు పెరకడంగాని వలదుసుమండి. కొర్డిదారినవచ్చిన కొన్నిలకు యీ అధికారముండడం ప్రజలకు యిష్టంలేదు.

మళ్ళీపెళ్ళి కేసు

గణపతినాయుడుగారికోర్టులో ముద్దాయిలంతా హాజరైనారు. ఎట్టకేలకు పెళ్లికూతురుగూడ. సివిల్‌కోర్టు తీర్మానంవరకు యీక్రిమినల్ కేసు నిల్పమన్నారు. కోర్టు వల్లకాదన్నది. హైకోర్టులో ట్రాన్సఫర్ పెట్టుకుంటామన్నారు. 27 తేదికి వాయిదా—

జాతర

పెమండ్లలో జాతర. వేంకొద్ది ప్రాణాలు బలి గాబోతున్నవి. భగవంతుడు యిన్నిప్రాణాలను బలి యివ్వమంటాడా?

దానములలొ అన్నదానంబు హెచ్చురా
దయయువందు భూతదయయె హెచ్చు
ప్రాణికోట్లదావు రక్షించుటే హెచ్చు
విశ్వదాభిరామ వినరవేమ॥

కోవూరు తా॥ కాంగ్రెస్

కాంగ్రెసు అనేకాన్ని 30 గ్రామాల్లో పనిచేసిందాట్రిన, మాలపాలిప్రవృత్తులు, అంతమాత్రమున్నా చాలనముండవద్దా?

బ్యాంకి డైరెక్టరు

సూళ్లూరుపేట సర్కిల్‌లో చేరిన కోఆపరేటివ్ సంఘములన్నీ చేరి 18 తేది పాళెపు దశరథరామిరెడ్డిగారిఅధ్యక్షాన లప్పైపూడిచెంగారెడ్డిగారిని బ్యాంకి డైరెక్టరుగా ఎన్నుకొన్నారు.

• • •

కోఆపరేటివ్‌స్టోరు తరపున బ్యాంకికి ఒక డైరెక్టర్ను ఎన్నుకోవాలె. కమ్యూనిస్టు దుప్పూరు బలరామిరెడ్డిన్ని, కాంగ్రెసు మహానందరావుకన్నీ పోటీ చేస్తున్నారు. ఇదివరకు అనాదిగావున్న కమ్యూనిస్టు కంటే, యీదఫా కాంగ్రేసువక్షీయునికి అవకాశమివ్వడం ధర్మంగదా, న్యాయంగదా, సబబుగదా?

• • •

వెంకటగిరిలో కొన్ని సొసైటిలంపేర్లే బటన్ల లిస్టులో లేకుండా బ్యాంకివారు 'ఆకుందేలును కోడిపిల్లగుటుక్కున మ్రింగినట్లు మింగేశారని వెంకటగిరి తా॥ రైతునాయకుడు వెంకటసామిరెడ్డిగారు పిర్యాదుచేశారు దిద్దరిదిద్దారువారికి.

హరిజనబాలికల హాస్టల్

పేదబాలికలకు అల్లాడి వాసుదేవరావుగారు [illegible] రు. వస్త్రదానము చేసినందుకు అన్నపూర్ణమ్మగారి కృతజ్ఞతేకాదు మా కృతజ్ఞతగూడా—

ఫుడ్ కౌన్సిల్

అధికాహారోత్పత్తి భూములు అవర్గానికే చెందాలనీ, ధాన్యం నిలవ ఉత్తమాన్వేషణకు వ్యవసాయ, సహకారశాఖల ఏర్పాటుచేయాలని కోరింది 6 తేది సమావేశంలో—

సుఖవార్తలు

దామోదరం కృష్ణదాసుగారు 11 తేది పుత్రులపొందిరి పరమపదించిరి.

గూడూరు మాజీహెడ్మాష్టరు అద్దేపల్లి లక్ష్మీనారాయణగారు 12 తేది మరణించిరి. విద్యార్థిలోకమంతా కంటతడిబెట్టింది వారికుటుంబాలకు సానుభూతి.

కోతులు

మున్సిపాలిటీలో కోతులందాక బాస్తిగా వుంది. సంస్థ. కూరగాయలు పండించుకొనే పాళెస్తులవారులకు లేదుగదా? పెంకులంతా పూడదీసి కొంపల్లో వుండనిచ్చేట్లులేదు. ఇన్నాళ్ళు పీటిపట్టి అడవ్యాలకు ఎగుమతిచేసేవారు. ఇప్పుడి అధియుహస్త మెవరిచ్చారయా హనుమయ్యా?

లక్కీబోర్డు

గూడూరు, సూళ్లూరుపేటలో లక్కీబోర్డు లను ఉన్నదరట. ఈవిషయం పోలీసుకు తెలియనంటారా?

— కొరవ 4.వ పేజీలో.

పల్లెటూళ్లు

నర్రవాడ.

గ్రామోద్ధరణసంఘం 8 తేది సమావేశమై పరి సర గ్రామం కిచ్చేట్లుగానైన కిరననాయుల్ యివ్వ నిరాకరించిన ఉదయగిరి తాసీల్దార్‌గారి చర్యను నిర సించి, జిల్లాకలెక్టరుగారికి విజ్ఞప్తి చేసేందుకున్నూ, 'బియ్యంకరువు' నివారించవలసిందని అధికారులను కోరుటున్నూ, పంచాయతీబోర్డు పరిపాలనతీరును నిర సిస్తూన్నూ తీర్మానించారు.

కందుకూరు.

హైస్కూలు తెలుగుపండితులు కీ॥ శే॥ నందుల పురుషోత్తమశాస్త్రిగారి మృతవార్షికదినం (మార్చి 1) నాటికి హైస్కూలులో వారి చిత్రపటం ఆవిష్క రించుటకున్నూ, స్మారకనిధి వసూలుచేసి, వారిపేర స్కాలర్‌షిప్పు యిచ్చుటకును 16 తేది కందుకూరు పెద్దలంతా వి. వి. నరసింహంగారి అధ్యక్షతన తీర్మా నించుకున్నారు.

నిడిగల్లు.

కాకవరెడ్డిగారి అధ్యక్షతన ఆరోగ్య శిశువారోత్స వాలు జయప్రదంగా జరిగాయి.

చెన్నూరు.

ఓ గూడూరుతాలూకా కాంగ్రెస్ పెద్దల్లారా! కదలి రండయ్యా! కమ్యూనిస్టు వేరుపురుగును పెళ్లగించి పొండయ్యా అని ఒకరైతు మనవిచేస్తున్నాడు.

నెల్లూరు ముచ్చట్లు

(3-వ పేజి కొరవ)

మఠంలో

దత్తాత్రేయమఠంలో 14 తేది స్త్రీలసభ జరిగింది. శాశినివానిని పార్వతమ్మగారు, కనకమ్మ, రామరత్న మ్మగారలు మరికొందరు ఆధ్యాత్మికం మొదలు అధి భౌతికంవరకు ఉపన్యసించారు.

పద్మశాలీయ సంఘం

14 తేది సమావేశమై సంఘమును స్థాపించిరి. మూలధనమునకు ఆదినం రు 2026 లు చందాలు లభించినవి. కపురవరం చెంగయ్య, మిట్టదొడ్ల చిన పెంచలయ్య, గుత్తికొండ భావనారాయణగారలు తలా రు 516 లు సమర్పించిరని కార్యదర్శి తెలుపు తున్నారు.

ప్రకాశంపంతులు

ప్రకాశంపంతులు 18 తేది మధ్యాహ్నం నెల్లూరు వచ్చి ఆరాత్రి రాజమండ్రికి పోయిరి.

ముగ్గురు బిడ్డలు

నెల్లూరు కన్నెకలఆసుపత్రిలో 8 తేది కుందుర్తి లింగమ్మ ముగ్గురుబిడ్డలను కన్నది. అంటే తెల్ల పాడాంక్రింద నలగడానికి మరి 3 జీవులు పుట్టిన్నర సంతోషం.

2 బండ్లు అంతర్ధానం

'ఇల లకానురవృత్తి
వరెనుండు ముదివర్తి'

లో 8 తేది ప్రాంతాన ఒకరాత్రి రెండు పెద్దబండ్లకు రెక్కలువచ్చి ఎగిరిపోయినవి. ఎక్కడికో, ఏమిటో?

రాజరత్నం మర్గయా

నోట్ల సృష్టికేసులో శిక్షింపబడ్డ వస్త్రేఖానాసేల కేసన రాజరత్నం జైల్లో చనిపోయినాడట.

"మున్నాళ్లముచ్చటకు
మరిసేవుతరిసేవు
ముందరిగతి తెలియుచిలుకా"

తక్కినవారి ఆసీలు ఎహుశా రేపుతీర్పు—

బజారుధరలు

మొలగొలుకులు	పుట్టి ౧-కి రు.	౧౬౦-౦-౦
పిల్లిపెసర్లు	మూ ౧-కి	౨౦-౦-౦
ఫులవలు	..	౨౫-౦-౦
పెసలు	..	౧౯-౩-౦
మినుములు	..	౨౦-౦-౦
బంగారం సవర ౧-కి		౫౬-౮-౦
వెండి తులం ౧-కి		౧-౩-౦

యీగొలుసు యెవరిది?

దంపువారివీధిలోనుండి, దాకలివీధికి పోవుదారిలో నాకు 16 తేది మధ్యాహ్నం ఒక వెండి కాలిగొలుసు దొరికింది. అది యెవరిదో, రుజువుచేసి తీసుకొని పోవచ్చును.

జి. యస్. రెడ్డి,
——జమీన్‌రైతు-నెల్లూరు.

బస్‌పనివారల గోడు

నజీరియాలో కొన్ని పెద్దలైన్లలో, ఇతర చిన్న లైన్లలో రిలీఫ్ ఇవ్వటికి ఇవ్వకపోవడం అన్యా యం. అధికార్ల రాకీదులు అందిన తర్వాతకూడా మాట్లాడక పూరుకోవడం మరింత అన్యాయం ఇవ్వకుండానే రిలీఫ్ ఇస్తున్నామనిచెప్పి అధికార్లను మోసంచేస్తున్నారు. పనివారలు మేల్కొనకపోతే, అధికార్లని లోకులు ఎంతని సహాయ పడగలరు? వచ్చేవారంలోగా ఇతర సర్వీసులులోవలె రిలీఫ్ ఆరంభంకాకపోతే, సర్వీస్‌బండ్లు ఏ వ రా లు ప్ర క టి స్తా ము. ప్రాసిక్యూట్ చేయవలసిం దని అధికార్లను కోరవలసివస్తుంది. ఇదే ఆఖరుసారి మనవి. పనివారల నడుములు విరిగిపోతున్నవి, అందువల్ల సంగతి వంవర్యాలు కనిపెట్టి నజీరియా సర్వీస్ సొంతదార్లు నడుస్తారని ఆశిస్తున్నాం.

మిగత సర్వీసులసంగతి వచ్చేవారం.

మహమ్మద్ అబ్దుల్‌సలాం, కార్యదర్శి,
నెల్లూరుజిల్లా మోటార్ లేబర్ యూనియన్.

దేవరంపాడు.

కమ్యూనిస్టులపీవు పింగాణీమోత శాస్త్రలో తప్పి పోయింది 14 తేది. గాంధిగారిని, నేతాజీ బోస్‌ను తిట్టే సహిస్తారా?

యిల్లు విక్రయం నోటీసు.

శ్రీ. శే. శ్రీమాన్ కె. వి. రాఘవాచార్యులవారి వద్దనుండి నేను కొనుగోలు చేసుకొన్నటువం టిన్ని, ప్రస్తుతం పైడాసుబ్బరామశ్రేష్ఠిగారి దేవతా బీడీ ఫ్యాక్టరీ ఉన్నటువంటిన్ని నెల్లూరు ట్రంకు రోడ్డు రంగనాయకులపేటలోని మిద్దెయిల్లు విక్ర యించబడును. కొనదలచువారు, నన్నుగాని, మూలే దారుపేటలోఉండే డాక్టరు అల్లాడి మహాదేవయ్య గార్నిగాని అడిగి వివరములుతెలుసుకో వచ్చును.

అల్లాడి రామస్వామి అయ్యర్,
లక్ష్మీవిలాస్. అత్తిలోట అగ్రహారం.

టీచరు కావలెను

వల్లూరు పంచాయతీబోర్డుతరఫున నారికేళ్లపల్లిలో యుండు స్కూలునకు, వక ఆదిఆంధ్ర టీచరు కావ లెను. దరఖాస్తులు 31-12-45 తేదీలోగా యీక్రింది అడ్రసుకు పంపుకోవలెను.

దువ్వూరు వీరరాఘవరెడ్డి,
ప్రెసిడెంటు - పంచాయతీబోర్డు,
వల్లూరు, ముత్తుకూరుపోష్టు.

నెల్లూరు డి. ము. కోర్టులో
O. S. 638/45.

కొండ్లపూడి ఊదేవమ్మ మైనరయినందున గార్డియన్‌తండ్రి కొండ్లపూడి ఆదిశేషారెడ్డి } వాది.

కందాడై రాజగోపాలయ్యంగార్ వగైరా ప్రతివాదు శ్రీ కందాడై రాజగోపాలయ్యంగార్ అనువారికి.

వాది పీ వగైరాలమీద నెల్లూరు రంగనాయకులపేట కాళీస్థలం ప్రహరీగోడలోనుంచి కంతలు పెట్టగూడ దనే వగైరా పరిహారములకు దావాచేయబడియున్నది అందులగూర్చి పిలుచేవబడును 12-1-46 దిన పై కోర్టులో తెలుపుకొనవలెను. లేనియెడల నీవరోక్ష మందు తీర్మానించబడును.

మైనరుగార్డియన్ కొండ్లపూడి ఆదిశేషారెడ్డి, వాది.

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ములను విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

యిల్లు విక్రయము

కావలి తాలూకాఆఫీసు ఎదురుగాయుండు మిద్దెయిల్లు 5 అంకణములది సున్నముతో, బొంతరాయితో కట్టబడి. వెనుక 1½ అంకణము కల్లికటు పెంకుపహారా 1½ అం. మిద్దె, వంటగది, బావి, 8 సెంట్లు, లేక 48 అం. కాళీస్థలం. రు 4000.

ఎ. రాఘవయ్య, సుబేదారుపేట, నెల్లూరు

23-12-45 ఆదివారం

— వినాయక —

టాండేటాకీసువారి

నయా సన్‌సార్

అశోక్‌కుమార్ · రేణుకాదేవి

త్వరలో:

నాగయ్య · భానుమతి నటించిన

వాహినీవారి

"స్వర్గసీమ"

ఈశ్వర్స్
రత్నపురుష లేహ్యం
బలము యౌవనముకు
(అన్నిషాపులలోను)

సాకరియా సుగంధ వక్కపొడి

SCENTED Sakaria NUT POWDER

దుర్వాసన పోగొట్టును.
జీర్ణశక్తినిచ్చును.
—)అందరువాడుదురు(—

నిర్మాతలు:
దిసాకరియా పెర్‌ఫ్యూమరీడిపో,
201 గిడ్డంగివీధి-నెల్లూరు.
దక్షిణయిండియా సోల్‌ఏజంట్లు:
పాపులర్‌ప్రాడక్ట్సు కంపెనీ,
18, నారాయణమొదలివీధి, జి. టి. మద్రాస్.


డాక్టర్ వెంచల్స్
చర్మరంజన్
(రిజష్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్‌డిపో నెల్లూరు



ఈ జీవం రక్షించ బడితీరాలి...

లివరు వ్యాధి ముదిరిన సమయంలోకూడా పిల్ల ప్రాణాన్ని కాపాడవచ్చును.

తెలియకనో అశ్రద్ధవలననోలేక సరియైన చికిత్స లేకనో పిల్ల దుస్థితి చెందటంతోపాటు లివరుగట్టిపడటం, లివరు ప్రదేశంలోనొప్పి, ఉష్ణోగ్రత, పసికర్లు (ఇందు



వలన మూత్రము, కళ్లు, చర్మము పసుపుపచ్చగా వుండుట), పొత్తికడుపులో నీరుచేరటం, పొత్తికడుపు పెద్దదికావటం, పొత్తికడుపు నరాలు ఉబ్బటం, కాళ్లుచేతులు,

ముఖం వాచటం. ఈ మొదలైన లక్షణాలు కలుగుతున్నప్పుడు భయపడరాదు. ఈ పరిస్థితుల్లోకూడా సరియైన శ్రద్ధతీసుకుని జమ్మువారి లివర్‌క్యూర్ "కాంప్లికేటెడ్" వాడినట్లయితే పిల్ల బాగుపడవచ్చును.

వేలకొలదిపిల్లలను మృత్యువువాతనుంటి రక్షించటానికి జమ్మువారి లివర్‌క్యూర్ 35 సంవత్సరాలుపైగా ప్రఖ్యాతిగడించినది: పసిపిల్లల లివరు & స్ప్లీను వ్యాధులకు ఇదే దివ్యౌషధమని చెప్పటం అతిశయోక్తికాదు.

జమ్మువారి
లివర్ క్యూర్

వివరములకు:
జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు — మద్రాసు.
బ్రాంచీలు — కొలంబో — కలకత్తా — ఢిల్లీ — తిరుచిరాపల్లి — బెంగుళూరు — విజయనగరం.
J. 55.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, తెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము. బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి, & కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.



కల్పాశ్రమము — నెల్లూరు

క్షీరబల

పక్షవాతము - రక్తవాతము - కీళ్లనొప్పులు
మొదలగు సమస్త వాతవ్యాధులకు .....

స్థాపకులు:— సి. ఆర్. గోపాల్‌బ్రదర్సు.
ట్రంకురోడ్డు - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణం బ్రాంచి:
7, సారంగపాణికోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి:
15, నూతనయపిళ్లెవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

మందసాఎస్టేటు రైతులఅలజడి:

శిస్తు చెల్లించిన రైతులపంట జప్తు

కోతకు సిద్ధముగానున్న 30, 40 గ్రామాలలోని పదారువందలమంది రైతుల పంటలపై మందసాఎస్టేటువారు 'ఖడే మామూలుజప్తు' (Standing Crops' attachment) తెచ్చి, రైతులలో పెద్దఅలజడి కల్గించారు. విశాఖజిల్లా కాంగ్రెసుఆఫీసుకు అనేకగ్రామాలనుండి తమ దైన్యస్థితిని తెల్పుకుంటూ, రైతులు అర్జీలుపంపుతున్నారు.

దానిమీద జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి సర్దార్ గౌతులచ్చన్నగారు, మందసా, హరిపురం, రతి, హంసరాళిగ్రామాలలో మకాంచేసి, 12, 13 తేదులందు షుమారు 40, 50 గ్రామాలరైతుల ద్వారా పరిస్థితులను స్వయముగ అవగాహన చేసుకొని యీక్రింది వివరములు తెలియ జేయుచున్నారు:—

శ్రీ లచ్చన్నగారితోపాటు ఏజన్సీముఠా రైతు నాయకుడు మర్లిపెద్ది కృష్ణమూర్తి, మందసా రైతు నాయకులు విశ్వనాథం, లక్ష్మీనారాయణ, రాజారావు, అబ్బాయిగారలుగూడ 'విచారణ'లో పాల్గొన్నారు. ఖిల్లోయివద్దను, రత్తిలోను జరిగిన ఆయా ప్రాంతీయ రైతుసభలలోను పాల్గొన్నారు.

ఈ ఖడేమామూల్లు జప్తులు షుమారు 30.40 గ్రామాలకు చెందిన 5, 6 వందల రైతుల పండించే పంటలకు నిర్బంధము కలిగినది. గత 3,4 సంవత్సరముల పాతబకాయీ డిక్రీల మొత్తాలకే గాకుండ 1940కి పూర్వపు 1346-47-48-49 పురాతన ఫసలీలకును శిస్తులుపూర్తిగా చెల్లించలేదని బకాయీలు తేల్చి దావాలువేసి చేయించిన ఎక్సుపార్టీడిక్రీలమొత్తాలకుకూడ ఈ జప్తులు తేబడినవి. ఎంతకాలమునుండి ఆందోళనచేస్తూ మొరపెట్టుకుంటూయున్నా పట్టాలు ట్రాన్సుఫర్ చేసి యివ్వబడక, పట్టానెంబరొకటే అను కారణమున శిస్తులు చెల్లించిన రైతుల పంటలపై కూడా జప్తులు జారీచేయబడియున్నవి. అన్నిటికంటె విపరీతమేమంటే గత సంవత్సరమున రాజాగారు ప్రకటించియున్న రిమిషన్ల మొత్తాలుకూడా బకాయీలక్రింద తేల్చి దావాలుచేసి డిక్రీలుచేయించిన ట్లుగా మా విచారణలో తెలిసినది. ఇటువంటి డిక్రీల మొత్తాలన్నియు వసూల్లు చేసికొనుటకిదే సమయమని ఎస్టేటువారు తాపత్రయ పడుచున్నట్లున్నది. పొలాలలోనే పంటలన్నీ సర్వనాశనమయ్యేదానికంటే, కనీసము తైలు వద్దకైనా రైతులచే చేన్లు కోయించి, నూర్పించి, మదింపులకు, విత్తనాలకు, కుటుంబకుక్షికి కావలసినధాన్యము అంచనావేసి దాన్ని మినహాయించి, మిగతాధాన్యం డిక్రీ మొత్తాల క్రింద వసూలుచేసుకోడానికి ఎస్టేటువారుపూనుకొనక పోయినచో, ప్రభుత్వాధికారులు జోక్యము కలిగించుకొని రైతులకు న్యాయము కలిగించాలని కోరుచున్నాము.

జలాశ్రయాలు.

శిస్తు దస్తుల పమాళ్ళకై హడావుడిచేసే ఎస్టేటు, జలాశ్రయాల మరామత్తుగూర్చి లేశమైనా శ్రద్ధతీసుకోవడంలేదు. చిరకాలమునుండి మరామత్తులులేక వాగులు, చెరువులు దిబ్బలగుచున్నవి. యదుములు భూములు నిరుపయోగమవుతున్నవి. ఉన్నవే పాడవుతుంటే క్రొత్త జలాధారాలు కల్పించేదెక్కడ?

ఫారెస్టు అల్లరులు.

ఫారెస్టుపన్నుల పద్ధతికి ఒకదారి, తెన్ను, కాలనిర్ణయములేక యిష్టమొచ్చినరీతి యెప్పుడుపడితే అప్పుడు రేట్లు నాల్గు, ఐదు, ఆరురెట్లుకు విపరీతముగా గత 3 సం॥లలో హెచ్చుచేశారు.

ఇక సవరులపెట్టి దాకిరీలు, ఏజన్సీప్రాంత రైతులపెట్టి దాకిరీలుగూర్చి వర్ణించలేము. ఫారెస్టు వుద్యోగుల కనుసన్నలలో మెలగక, వారికి సేవచేయని వారికి నిలువనీడ యున్నదా? ఏమంటే ఫారెస్టు కేసులబనాయిస్తారు. ఫారెస్టు గార్డుగారి కబురువచ్చే సరికి పరుగెత్తుకొని వెళ్ళాలినిందేజనం.

వుద్దానం మెట్టుప్రాంతీయుల బాధలు.

ఈప్రాంతమంతా యినుకపల్లులు. నిత్య కష్టజీవులైన నిరుపేదరైతులు దాదాపు అందరూ బర్మాకాంగీశీకులు, వారి కుటుంబీకులే. నూటికి ఒక్కరికైనా సంతకాలు చేయుటమురాదు. ప్రధాన జీవనాధారాలలో ముఖ్యమైన నీటికే ప్రజలుపడేపాట్లు అలవికావివి. 2, 3 మైళ్లుపోయి తెచ్చుకుంటేగాని త్రాగేనీటికి గతిలేదు. రహదారీ సౌకర్యాలుగూర్చి యిక ఆలోచింపవలసిన పనేలేదు.

ఎస్టేటుపరిపాలనా విధానము, మధ్యయుగపు మహమ్మారీ విధానమునే మరపించుచు. సాగు హక్కున్న రైతులకు తమ భూములలోని చెట్లపై హక్కులేదట. చేలోని మామిడి మున్నగుచెట్ల ఫలసాయము రైతులు ముట్టుకొనడానికి వల్లకాదు. నోటీసులులేకుండానే యింటియజమాని లేకపోయి నప్పటికీ యింటిలో జబర్దస్తీగా జొరబడి కంచం ముంత శిస్తుదస్తులక్రింద జప్తుచేస్తారు. ఆలించి, పాలించే దిక్కులేదు.

శ్రీ రాజాగారు వెంటనే తమ చాకిరీదారులుచేస్తున్న అక్రమాలు, అన్యాయాలను అరికట్టి ఎస్టేటు వ్యవహారాలన్నీ, ఒక కట్టుబాటుగ క్రమమైన పద్ధతులపై నడిపించి, రైతుల కష్టనష్టాలు కనిపెట్టి తగురక్షణ కలిగించి సామరస్యముతో పరిపాలన సాగించి పరస్పరప్రేమవిశ్వాసాలు పెంపొందచేయాలి. ఎస్టేటువారు యిందుకు పూనుకోనపుడు ప్రభుత్వమే జోక్యం కలుగజేసుకొని, మందసాఎస్టేటు రైతాంగపు యీతి బాధలు విచారించి, వారికి తగు రక్షణ నొసంగుటకు వెనుదీయరాదు.

ఈఎస్టేటులోనైనా ప్రజలంతా బర్మాపై ఆధారపడిన

విమర్శాతరంగాలు

మర్మము లేని మాటలేనా?

ఆంధ్రరాష్ట్రము: స్టాథమ్.

తెలుగు జిల్లాల దర్జెలను తేటాయింపు చేయుటానికి (త్రావేందుకు) రాగిచాలలేవని కుంటిసాకుచెప్పిన మద్రాసు ప్రభుత్వమును యీనాడు ఆంధ్రరాష్ట్రనిర్మాణంవల్ల వింత అభిమానంపుట్టింది. తెలుసా?

అమర్త్య బెజవాడలో స్థానికసంస్థల సన్మానముకు ప్రత్యుత్తరమిస్తూ, మద్రాసు గవర్నర్ ప్రధాన అడ్వయిజర్ సర్ స్టాథమ్‌గారు (వ్యక్తిగత హోదాతోనే) అన్నమాటలు:

"పరిపాలనా సౌలభ్యముకొరకు యీరాష్ట్రాన్ని విభజించకతప్పదు."

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము ఒక హక్కుగా గాక, పరిపాలనా సౌలభ్యం దృష్టితోనే కాకపోయిన అలవ్యము గనైన గుర్తించిన స్టాథమ్‌గారిని అభినందించవలసిందే. గాని, మాటలలో మర్మంలేదా?

"అక్కలో విషం అంగిట్లో అమృతం" వలె లేవా అని ప్రత్యుత్తరంగి ప్రశ్నించవలసివస్తున్నది.

శాసనసభలో రెండు పర్యాయములు భాషాప్రయుక్త రాష్ట్ర విభజనాతీర్మానం అంగీకరింపబడిన విమ్మట, యుద్ధకాలమందు పరిపాలనాభారం అత్యంతముగ వున్ననూ 1943 లో కన్పించని పరిపాలనా భారం యుద్ధానంతరం-1945 ఆఖరులో- అడ్వయిజరీ ప్రభుత్వ అంత్య ఘడియలలో, కన్పించటమే వింతగా వుంది. చనిపోతూనైనా 'హరి' అని రెండక్షరాలు పల్కుదామనే భగవచ్చింతనారహితులవలె వుందేమో నేటి స్టాథమ్ సౌహార్దము అని అనుమానం.

అక్కలోగూడ అమృతమేవుంటే యింతటనైన సరిహద్దుల నిర్ణయకమిటీనివేసి, ప్రజామంత్రివర్గం యేర్పడే యేర్పాటుతో రాష్ట్రవిభజన జరుగుటకు ఏపాటి ఆలస్యము జరుగు అవకాశంలేకుండా మార్గం సాఫీచేయటం భావ్యం. రాష్ట్ర విభజనవల్ల వారి సామర్థ్యానికి విజాయితీకిదే అగ్నిపరీక్ష!

కనీసం పరిపాలనా సౌలభ్యముకు విభజన ఆవశ్యకతను గుర్తించిన అడ్వయిజర్‌గారు, ఏర్పాటవున్న విభాగ రాష్ట్రముల పరిహద్దులతోనిమిత్తంలేకుండా, యీనాడే మద్రాసుకు ఉత్తరముగవుంచు అన్నిజిల్లాలను ఒకటిగా విభజించ, వెనుదీయకుండురుగాక. మాటలలో మర్మంలేదని ఇది జరిపించినపుడే అనగలం.

* * *

రుధిర తిలకం

"తమ రక్తధారచే భారత స్వాతంత్ర్య సంగ్రామమును పునీతపరచిన ఆగస్టు ఆత్మబలిదానం"ను అడ్వయిజరు ఆజాద్ కీర్తించారు.

స్వాతంత్ర్యమీద ప్రీతితో సంగరకేళి వోలలాడలేని ఉత్తరకుమార ప్రజ్ఞలకు అవిలువపూజ్యం గదా!

'విజయమో, వీరస్వర్గమో' అను దీక్ష సంగరరంగమునకు ఉరికే ప్రతిసైనికునియందు వుంటుంది. బనా బర్గతికన్నాలాంటి చీకులకు సైతము వీరరసము సూరిపోసిన వీరమాత, వీరపత్నులకు కొరవలేని దేశమే!

అవి పాతమాటలు!

రక్తములో గింటుముంచి, ప్రతిజ్ఞాపత్రంపై సంతకంచేయటం భారతదేశ పరిత్రలో క్రొత్తగాదు. నవభారతచరిత్రలోను అది బహుళవ్యాప్తినందింది. బెంగాల్ టెరరిస్టుయుగంలో టెరరిస్టుపార్టీసభ్యులు తమ పార్టీ ప్రమాణపత్రమును మేని రక్తధారలో వ్రాసేవారు. విప్లవపార్టీలన్నింటికి ఈ రక్తచిహ్నం లతరుచు విధిగావుంటుంది. నెత్తురుమీద పచ్చగడ్డిపెట్టుకొని చేసే ప్రమాణం యెట్లుపవిత్రముగ భావింపబడునో, అదే రీతి రక్తపిత్త సంతకమును విప్లవపక్షములు పరమపవిత్రముగ పరిగణించటం కద్దు.

కావుననే ఆజాద్‌హింద్‌ఫౌజ్ స్థాపకుడు నేతాజీ బోస్‌గారు "మీ రక్తమునివ్వండి. మీకు స్వరాజ్యం యిస్తా"నని రంగూనుసభలో ప్రకటించి "రక్తదాతలను స్వాతంత్ర్యప్రదాతలుగ ప్రస్తుతించారు.

నేను లాహోర్‌లో ఆజాద్ హింద్ సేనాధ్యక్షుడైన విద్యార్థి (విద్యార్థి కాంగ్రెస్‌నేత) తాను ప్రమాణపత్రంపై తనమేనిరక్తంతో సంతకం చేయుకమేగాక, ఒకగిన్నెడు నెత్తురుతీసి, ప్రమాణపత్రంపై సంతకం పెట్టిన సోదర ఆజాద్ సేనకులందరికి 'రుధిరతిలకం' దిద్దారు!

ఆచార్యరంగాగారు "మనం జై హింద్ యుగంలో తాత్కాలిక జాతీయప్రభుత్వ దశనుండి, సుస్థిర స్వేచ్ఛాప్రభుత్వ స్థాపనకు పురోగమించు ప్రయత్నంలో వున్నాం" అనగల్గుట యిట్టి రక్తదాతలుండుట వల్లనేగదా!

ప్రభువర్గ సైనికకోటిని రక్షించుటకుజరిగే రక్తదానముకు మించిన ఆదర్శ రక్తదానమే యిది! ఈ యువకుడు దిద్దిన 'రుధిరతిలకం' విప్లవ మార్గగామి యగుగాక! జై హింద్!

ఎల్లరు సహాయపడండి!



అనాథ శిశు శరణాలయము - నెల్లూరు.

నెల్లూరి జిల్లాకలెక్టరు టి. ఎ. వర్గీసు ఐ. సి. ఎస్. గారి యాజమాన్యమున

నెల్లూరు అనాథ శిశు శరణాలయ సహాయార్థము

ఆదివారము 6-30 గం॥ 30—12—1945.

టవున్ హాలులో

శ్రీమతి 'మధురగీతావాణి'

ఎస్. సి. వసంతకోకిలం గారి

★ గానసభ ★

గానము — ఎస్. సి. వసంతకోకిలం
వయలిన్ — టి. కృష్ణమూర్తి
మృదంగము — రామనాథ్ — ఈశ్వరన్
ఘటం — విద్యాద్రయ్యర్

పోషకులు:—రు. 100; 50; 25.
టిక్కెట్లు:—రు. 10; 5; 3.

మేనేజింగ్ కమిటీ.



నెల్లూరు అనాథశిశుశరణాలయానికి చేయూతనివ్వదలచిన
గానచిత్త: శ్రీమతి 'మధురగీతావాణి' వసంతకోకిలం

ఆజాద్ హింద్‌ఫౌజ్ నిధి నెల్లూరు

రు 100 లు పైగా యిచ్చినవారు

మొగళ్లపల్లి పిచ్చయ్యగారు రు 116 లు.

రు 50 లు మొ॥ రు 100 లు వరకు ఇచ్చినవారు:

ఆంధ్ర టెక్స్‌టైల్సు రు 51 లు, లక్ష్మీప్రసన్న టెక్స్‌టైల్స్ రు 56 లు.

రు 50 లు యిచ్చినవారు

గాదిరెడ్డి పెదనరసింహములునాయుడు, యెరట వల్లి చంద్రశేఖరరెడ్డి, దరిశి గురుస్వామిశెట్టి, ఎం. యస్. సుబ్రహ్మణ్యం అయ్యర్‌గారలు.

రు 25 లు యిచ్చినవారు

వి. నాగరాజశెట్టి, వాకాటి వెంకటరంగం, బొమ్మిశెట్టి రామనాథం, వీరభద్రయ్యశెట్టి కంపెనీ. శ్రీ రామచంద్ర స్వదేశీ బట్టల కంపెనీ, యం. వెంకయ్యనాయుడు, కొప్పర్తి వేమయ్యశెట్టి, కంచర్ల కన్నయ్య. కోవూరు టెక్స్‌టైల్సు, రాచపూడి వెంకయ్య, పరిటాల కనకమ్మ పేటేటి గురవయ్య & కో. విద్యార్థి కాంగ్రెస్‌వారిద్వారా, రేబాల పట్టాభిరామరెడ్డి, రేబాల లక్ష్మీనరసారెడ్డి, వై. రామమూర్తి, గుంట్రా సుబ్బారెడ్డి గారలు.

రు 20 లు యిచ్చినవారు.

యం. జి. కృష్ణమూర్తి, పిచ్చిక సుబ్బరామయ్య. వాహిని టెక్స్‌టైల్సు. ఎ. వి. కెనార్డ్, యస్. బాల సుబ్రహ్మణ్యం. బొద్ది పెద్ద అబ్బాయిరెడ్డి గారలు.

రు 5 లు మొదలు 20 లోపు యిచ్చినవారు

రు 18 లు: జనరల్‌స్టోర్సు.

రు 15 లు: యూనివర్సల్ ఫాబ్రిక్సు, రాయవరపు శంకరయ్య, తల్లాడి రామకోటయ్య, రాచపూటి శేషాచలం గారలు.

రు 12 లు: సాధు సుబ్బరాయుడుగారు. చిన్నబజారులో రూపాయిల వసూళ్లు.

రు 11 లు: భారతీమార్టు స్టాఫ్.

రు 10 లు: మాలపాటి ఆదివయ్యనాయుడు. ఎం. రామకృష్ణయ్య, బాబాస్టోర్సు, వట్నం కృష్ణవేణమ్మ. మాడరన్‌స్టోర్సు, మూర్తిస్టోర్సు, పాదిపేటస్టోర్సు. ఎ. వి. శేషయ్య. షేక్. బాబాసాహేబ్. పేహారు వరదయ్యశెట్టి. గోమేదకం రామలింగం, గాథం చిన్నయ్య, రావర్ల రామలింగయ్య నాయుడుగారలు.

రు 8 లు: వి. ఆర్. హైస్కూలు విద్యార్థులు.

రు 5 లు: గుండ్లపల్లి వెరుమాళ్లు. అద్దేపల్లి రామయ్య, ఆయిలా వెంకటసుబ్బయ్య, నంబూరు శీతాపతి, చేపాకం రంగయ్యాచారి, హిందూ సేవాసంఘం. శ్రీ లక్ష్మీనరసింహ సిల్వర్ వర్క్సు, మరుపూరు కోదండరామిరెడ్డి, మాఘం లక్ష్మీనరసయ్య, బోకల మునుస్వామిశెట్టి, వి. వి. రాధాకృష్ణయ్య. మనోహర ఫ్యాన్సీమార్టు, రైతుడిపో, బాలకృష్ణాస్టోర్సు. వై. శీతారామిరెడ్డి, కె. వి. సుబ్బారెడ్డి, యస్. వి. కృష్ణారెడ్డి, ఎ. శ్రీనివాసులురెడ్డి, బీదెళ్ల వరసింహులు శెట్టి, అబ్దుల్ అమీరుఖాన్, కె. దొరస్వామి, నావర్ల బ్రదర్స్, టి. శివరామయ్య, సి. మాలకొండయ్య, డాక్టరు రాజగోపాలాచారి, వి. రామస్వామిఅయ్యర్. ఆర్. గోవిందరావు. యన్. రాధాకృష్ణారెడ్డి, టి. రామానుజులురెడ్డి, శివ కుమారరెడ్డి, సి. ఎ. కృష్ణన్. శ్రీరామాంజనేయస్టోర్స్ వి ఎలా. రామకృష్ణయ్య. కాశీలం జగన్నాథరావు, కె. రామభద్రరాజు, సి. హెచ్. వీరాస్వామిశెట్టి, తలుపూరుమహాలక్ష్మమ్మ, వి. నందరరామరెడ్డి, బసవయ్యనాయుడు, మండలాపు రమణయ్యనాయుడు, మద్దారి జగ్గయ్య సన్సు, పెంచలపాటి వెంకటసుబ్బయ్య అండ్ కూరపాటి వెంకయ్య. అసురా శేషయ్య. సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, వంది కట్టు కన్నయ్య, వామ్మెన శేషయ్య. చిన్న లక్ష్మీనరసింహంగారలు.

రు 5 లు లోపు: హుండీలద్వారా రు76-8-10 లు సెల్లో 1-4-2 లు పిరాకాలు 81 రూపాయలు,

ఈవారం వరకు మొత్తం వసూళ్లు రు 2960—14—0.

31—12—45 సోమవారం

వినాయక హాలులో

* చింతామణి *

రాత్రి 9-30 గంటలకు.

భవానీశంకర్:— పులిపాటి వెంకటేశ్వర్లు
బిల్వమంగళ:— .. లక్ష్మీనారాయణ
సుబ్బిశెట్టి:— రేలంక వెంకటరామారావు
చింతామణి:— లక్ష్మీరాజ్యం (యిల్లాలు, పంతులమ్మలో నటించింది)

సి. చిన్నారెడ్డి, ఆర్గనైజర్.

పసిపిల్లలకు

అజీర్ణము మొదటి లివరుజబ్బులు వచ్చును. ఆపైన పాండువు, కామెల, వాపు. మొదలగు దారుణవ్యాధులు కల్గును, లివరువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకుమందులు వెతకుటకన్న బిడ్డల కజీర్ణము రాకుండ చేసికొనుటయే మంచిది. అందుకు

బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, పీటివలన కలుగు జలుబు, జ్వరము మొదలగు వ్యాధుల పోగొట్టి, బిడ్డలకు మంచిఆగ్ని, ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.

యోగరత్నాకరము

ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0

(ఖర్చులు ప్రత్యేకము)

గ్రంథములు దొరుకుచోటు:
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం, దండువారివీధి, నెల్లూరు.

బెజవాడలో డాక్టర్ కంభంమెట్టు విష్ణువర్ధనరావు, గవర్నరు పేటలో దొరుకును.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
188 కాకర్లవారివీధి, నెల్లూరు.

ఇంద్రజాల మహేంద్రజాలం

ఈగ్రంథంలో యోగదృష్టి, యంత్రములు, గారడీ, హస్తలాఘవం, పేక తమాషాలు, మనుష్యుని మాయంచేయుట, మామిడిచెట్టుపుట్టించుట జీవనమూలి, శరీరంలేనితల మాట్లాడుట, గాలిలో మనుష్యునివిల్చుట, మొ॥ వినోదవిద్యలున్నవి. దీనిచే మేజిక్ చేయగలరు. వెల రూ. 4.

వి. వి. పద్మశేఖరు, దబ్బు ముందుపంపండి.

ఏ.ఆర్. జనార్ధననాయుడు, ఒంగోలు

TONSINOL
For Tonsils

టాన్సిల్సుకు ఆపరేషన్ అవసరం లేదంటే, ఆపరేషన్ చేయించుకొని ప్రాణాలతో ప్రమాదం తెచ్చుకోవడం దేనికి?

అపరిమితమైన బాధలకు గురికావడం దేనికి?

నిరపాయకరమైన మా "టాన్సినాల్" పూత యోగిస్తే గొంతు కండల బాధ పూర్తిగా తగ్గిపోతుంది. 8000 కేసులకు పైగా ఇప్పటికి నయమైనాయి.

"టాన్సినాల్" అన్ని మందులషాపుల్లోను లభిస్తుంది 40 రోజులకు రు. 8/-; 20 రోజులకు రు. 5/-. వి. పి. చార్జీలు 0-14-0 ప్రత్యేకం.

టాన్సినాల్ లెబరేటరీ
58, గోవిందప్పనాయకన్‌వీధి, జి. టి. మదరాసు

క్రియ
గంటలలో వీర్యవృద్ధిగల్గించు దివ్యౌషధము

అమ్మబడును

అచ్చంరంగూన్ టేకు సరములు, దూలములు, కూచములు, దంతులు, తలుపులు, ద్వారబంధములు. కిటికీలు, చెక్కలు, అన్ని సెట్లు టోకు గాను సైజువారి.

పులి వెంకటసుబ్బయ్య. సైకిల్‌షాప్, ట్రంకురోడ్డు - నెల్లూరు.



డోంగ్రేగారి
బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.



తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మందులను వాడడం చాలా పెదనష్టం"

అప్పటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయే గాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహరి మాత్రమే. శ్వాసహరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గుపోయి, శ్వాసధారాళమగుటయేగాక, జీర్ణకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నరము నొప్పి, గొంతుకలో నసకలిగించు దగ్గు, మొదలగు గుండెజబ్బులకు శ్వాసహరి (నీలిరంగు ప్యాకెట్టు) ను వాడుడు. మలబద్ధకము, పులి తేపులు, వీటిచే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులగువారు శ్వాసహరి కాంపౌండు (ఎఱుపురంగు ప్యాకెట్టు)ను వాడుడు.

అందరుకెమిస్టులవద్దను. 3, 6, 12 డొసులు సైజులలో. రు 3-6-0, 5-12-0, 10-0-0 లు ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—
మెసర్సు: అప్పా & కో. బైనాబజారురోడ్డు,
.. శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్. తంబుచెట్టివీధి
.. అమృత రత్నాకర ఫార్మసి. గోవిందప్పనాయక్‌వీధి.


తయారుచేయువారు:
డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



PUROHIT SHWAS-HARI

వాణిజ్యమునకు — నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ :: నెల్లూరు

లెప్రసీ క్యూర్



(రిజిష్టర్డు)
సవాయి, కుష్టు, బొల్లి, మొదలగు సర్వ చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స.

చికిత్సకుపూర్వం
చికిత్సానంతరం

లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)
H. O. వాల్లేరు R. S. • శవాలాపేట 137.
గాంధీనగరం, బెజవాడ. మదరాసు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
(చింతలూరువారి)
బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.

Printer, Publisher& Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)